# ఇసుక అక్రమ దందాల్లో కీలక నిందుతుడు అరెస్ట్

## ఏసీపీ సారంగపాణి

**తొలి సమయం, డెస్క్ హైదరాబాద్ జూన్ 10**
ఆంధ్రప్రదేశ్ నుండి ఖమ్మం జిల్లాకు అక్రమంగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న కీలక నిందితుడిని చింతకాని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు వైరా ఏసీపీ సారంగపాణి తెలిపారు. జూన్ 5 న ఆంధ్రప్రదేశ్‌లోని కంచికచర్ల ప్రాంతం నుండి అక్రమంగా టిప్పర్ల ద్వారా ఖమ్మంకు ఇసుక అక్రమంగా తరలిస్తూ.. రోడ్డు ప్రమాదానికి గురి చేసి చింతకాని మండలానికి చెందిన మాతంగి నాగరాజు (34) మృతి కారణమయిన ఘటన విషయం తెలిసిందే.ఖమ్మం నుండి బైక్‌పై వస్తున్న నాగరాజును, బోనకల్ వైపు నుండి ఖమ్మంకు అతివేగంగా వస్తున్న ఇసుక టిప్పర్ ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్‌ను పోలీసులు రెండు రోజుల క్రితం అరెస్ట్ చేశారు.ఈ కేసు విచారణలో భాగంగా...ఆంధ్రప్రదేశ్ నుండి ఖమ్మంకు అక్రమంగా ఇసుక రవాణా నిర్వహిస్తున్న ప్రధాన నిర్వాహకుడిగా గుర్తించిన నిందుతుడు ఖమ్మం నగరం, రమణగుట్ట ప్రాంతానికి చెందిన దేవేందర్, వయస్సు 35 సం,లారీ యజమాని అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించిందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని కొందరు వ్యక్తులు ఆసరాగా తీసుకొని అక్రమంగా తెలంగాణ రాష్ట్రానికి తరలించి అధిక ధరలకు విక్రయిస్తూ.. ధనార్జనే లక్ష్యంగా వ్యవస్థీకృత నేరాలు పాల్పడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న నిందుతులపై కఠిన చర్యలు తప్పవని అన్నారు.వైరా డివిజన్లో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని,



ఎలాంటి అక్రమ రవాణాకి ఆస్కారం లేదని పోలీస్ తనిఖీలు ముమ్మరం చేస్తామన్నారు. ధనార్జన లక్ష్యంగా ఇలాంటి వ్యవస్థీకృత నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేస్తామని ఏసీపీ హెచ్చరించారు.

# నరేంద్ర మోదీ అత్యధిక కాలం పరిపాలన (4, 399రోజులు)

## దేశంలో చారిత్రాత్మక రికార్డు

**- బీజేపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో మోడీకి ఘనంగా క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు**




**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 10:**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాస్వామ్యబద్ధంగా అత్యధిక కాలం (4,399 రోజులు) దేశ ప్రధానిగా సేవలందించి, సరికొత్త చరిత్ర లిఖించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సంబరాలు మిన్నంటాయి. భారతీయ జనతా పార్టీ (భాజపా )లీగల్ సెల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ప్రాంగణం వద్ద ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో అత్యంత వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా లీగల్ సెల్ ప్రతినిధులు తుంపిల్ల శ్రీనివాస్ , నలుసాని ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధాని మోదీ హయాంలో దేశం అన్ని రంగాలలో అంతర్జాతీయ స్థాయిలో దూసుకుపోతోందని కొనియాడారు. మోదీ మరిన్ని దశాబ్దాల పాటు



దేశానికి సేవలందించాలని, ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక అర్చనలు, మంగళ హారతులు నిర్వహించారు.అనంతరం, మోదీ సాధించిన ఈ అరుదైన చారిత్రాత్మక విజయానికి సంఘీభావంగా ఆలయ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి లీగల్ సెల్ నాయకులు, న్యాయవాదులు, అభిమానులు అత్యంత భక్తిశ్రద్ధలతో క్షీరాభిషేకం (పాలాభిషేకం) చేశారు. ఈ ఆనందోత్సవాల మధ్య కోర్టుకు వచ్చిన క్లయింట్లు, భక్తులు, స్థానిక ప్రజలకు పెద్ద ఎత్తున స్వీట్స్ పంపిణీ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ లీగల్ సెల్ న్యాయవాదులు పుల్లఖండం శ్రీనివాస స్వామి, గద్దే కమల్ కుమార్, బోనగిరి అమర్‌నాథ్ గుప్తా, దుదిమట్ల మహేందర్, సీనియర్ న్యాయమూర్తులు ఎన్వి చలపతిరావు, బోనగిరి రవీంద్ర గుప్తా, డెగల సత్యనారాయణ, వై చెన్నమల్ల రెడ్డి, బి. మోహన్ నాయక్ ,న్యాయదులు వీరన్న, ఉమ. మహేషర్ రావు, పలువురు సీనియర్ న్యాయవాదులు, మరియు నరేంద్ర మోదీ అభిమానులు పాల్గొన్నారు.